ANDHRA JYOTHI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

సంపుటి 15 సంచిక 35

విజయవాడ, ఆగస్టు 4, 1974 ఆదివారం

6 పేజీలు 25 పైసలు

విజయం గారంటే:- తప్పితే తరువాత పరీక్షకు ఉచితముగా శిక్షణ ఇవ్వబడును

ఇంటర్మీడియెట్ సీటుకు దొనేషను అక్కర్లేదు. మెడికల్ ఎంట్రెన్స్‌కు, ఇంటర్ తప్పినవారికి 5-8-74 నుండి క్లాసులు ప్రారంభం. ఉద్యోగులకు రాత్రి తరగతులు. హాస్టలు కలదు.

ప్రిన్సిపాల్ : మోచర్ల సూర్యనారాయణమూర్తి

విజయ్ నికేతన్

గాంధీ నగర్ – హిందూ హైస్కూలు ఎదుట – విజయవాడ-3

68 సంవత్సరాలుగా దేశ ప్రఖ్యాతి గాంచిన

నారసింహతైలం (తిక్కవరపు జేడీరూట్సు)

పాలామృతం, పసిబిడ్డామృతం, కళత్రము, కుంకుమపువ్వు మొదలగు అనేక వస్తువులు సమదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, జవత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది.

220 గ్రా. డబ్బా రు. 6–25. పోస్టేజీ అదనము

పి.డి.పి. అండ్ కో. గుంటూరు, వైద్యులకు ఉచితము, ఎజెన్సీలు ఇవ్వబడును.

శనివారం ఉదయం నుంచి ఎయిర్ ఇండియా లాకౌట్

బొంబాయి, ఆగస్టు 3 — ఎయిర్ మార్గాలలో ఒక దినమంతా నియంత్రణలో ఇండియా సంస్థ నేటి ఉదయం ఎనిమిది గంటలకు తిరిగి వస్తాయి. ఇందువల్ల సంస్థ దినం గంటల నుంచి లాకౌట్ ప్రకటించింది. అదా అవుతుంది.

ఈ మేరకు కార్మికశాఖ విమానాశ్రయం వద్ద నోటీసులు తగిలించింది.

బొంబాయి–అండమాన్ మార్గంలో కొత్తగా పెట్టనున్న సర్వీసులకు వ్యతిరేకంగా నిన్నటి నుంచి పనిమానివేయడం ప్రారంభించిన పైలట్లకు ఈ లాకౌట్ వర్తిస్తుంది.

నిన్న సాయంత్రం అయిదు గంటల నుంచి పైలట్ల సమ్మె ప్రారంభించిన పరిణామంగా మొదటిసారిగా కలకత్తామీదుగా లండన్ వెళ్లే విమాన ప్రయాణం రద్దు అయింది.

లాకౌట్ విషయమై ఎయిర్ ఇండియా కొటేషనులో ఇలా పేర్కొన్నది:

"ఇందుమూలంగా అందరికి తెలియజేయునది ఏమనగా, మా సంస్థలో ఎయిర్ లాకౌట్ నిర్వహణ విభాగంలో 1974 ఆగస్టు మూడవ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి లాకౌట్ విధించబడినది.

"ఫ్లైట్ షెడ్యూల్ విమానాలు నడిపడానికి అంగీకరించిన సీనియర్ కెప్టెన్, కెప్టెన్ మినహా మిగతా సీనియర్ కెప్టెన్, కెప్టెన్లకు ఈ లాకౌట్ వర్తిస్తుంది."

లాకౌట్ విధించడానికి కారణాలను కొటేషను బోర్డులో వివరించారు.

నిరవధిక సమ్మె

ఎయిర్ ఇండియా పైలట్లు నిన్న సాయంత్రం నుంచి "స్లో స్పీడ్"కు బదులుగా నిరవధిక సమ్మె ప్రారంభించారు.

కేంద్ర ప్రభుత్వం మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 3 — స్లో స్పీడుకి కొందరు పైలట్లు తిరస్కరించిన పరిణామంగా ప్రసుతం ఏర్పడిన అశాంతి ఎరిసిరిని ఎదుర్కొనడానికి దృఢంగా వ్యవహరించాలని పలువురు పౌర విమానయాన మంత్రిత్వశాఖ ఎయిర్ ఇండియా మేనేజ్‌మెంట్‌ను ఆదేశించింది.

"స్లో స్పీడ్" ప్రకారం విమానం నడిపే పిల్చింది విశ్రాంతి తరువాతి విమాన సర్వీసులు నిలిపివేయడం, ఇంధనం కొనడానికి నిధులు లేవని ప్రధాని ఇందిరా గాంధీ వివరించారు.

ప్రధాని జోక్యానికి విజ్ఞప్తి

బొంబాయి, ఆగస్టు 3— ఎయిర్ ఇండియా సంస్థకు, పైలట్లకు మధ్య కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించడానికి జోక్యం చేసుకోవలసిందిగా ప్రధాని ఇందిరకు ఇండియన్ పైలట్స్ గిల్డ్ ప్రెసిడెంట్ కెప్టెన్ పద్మశ్రీ ఉజ్జ్వల్ కిలిగాం వేసింది.

గిల్డుకు, మేనేజ్‌మెంటుకు సుదీర్ఘ తర్జనభర్జనలు కొనసాగడానికి వీలుగా ప్రధానమంత్రి జోక్యాన్ని అర్థిస్తున్నట్లు ఆయన ఒక విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

మూడు లక్షల నష్టం

కలకత్తా, ఆగస్టు 3— పైలట్ల సమ్మె కారణంగా ఎయిర్ ఇండియా సర్వీసులు రద్దు చేయలేక ఒక విమానంలో వరకలను మరొక కంపెనీకి అప్పగించిన పరిణామంగా కేవలం ఒక విమానంద్వారా మూడు లక్షల రూపాయల నష్టం వస్తుందని ఎయిర్ లైన్స్ ప్రతినిధి ప్రకటించారు.

జోక్యం చేసికొనేదిలేదని ప్రధాని స్పష్టీకరణ

పూనా, ఆగస్టు 3— ఎయిర్ ఇండియా సమ్మె విషయంలో "ప్రస్తుతానికి జోక్యం చేసికొనేది లేదని" ప్రధాని ఇందిరా నేడు స్పష్టం చేశారు.

ఆమె అహమ్మదాబాద్ నుంచి ఇక్కడకు రాగానే విమానాశ్రయంలో విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆమె అలా అన్నారు.



నిక్సన్‌నుమందలించడానికి ప్రతినిధుల సభలో తీర్మానం

వాషింగ్టన్, ఆగస్టు 3— ప్రెసిడెంట్ నిక్సన్‌ను ఇంపీచ్ చేయడానికి గాను మందలించడానికి ఒక తీర్మానాన్ని అమెరికా ప్రతినిధుల సభలో నిన్న ప్రతిపాదించారు.

ఈ తీర్మానానికి సభలోని మైనారిటీ లీడర్ జాన్ రాడ్, వలవులు డెమొక్రాట్ల మద్దతు లభించింది.

నైతిక ధర్మాల గ్రాహ్యతలేనందుకు, అలక్ష్యం. దుష్ప్రవర్తనకు శ్రీ నిక్సన్‌ను ఆ తీర్మానంద్వారా మందలించడం జరుగుతుంది.

ఆ తీర్మానంపై ఓటుకు అనుమతికి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేసే సమస్యను అందుకు తగినకమిటీలకు విడిచిపెడతానని, కాని, తాను దానినికోరమనుచేయునని సభ స్పీకర్ కార్ల్ ఆల్బర్ట్ తెలియజేశారు.

ఇంపీచ్‌మెంట్ తీర్మానానికి అనుకూలంగా గాని, వ్యతిరేకంగా గాని ఓటు వేస్తానని ఆయన ఎన్నారు.

అంతకుముందు కొంతమంది రిపబ్లికన్లు, ప్రెసిడెంట్ నిక్సన్‌ను ఇంపీచ్ చేయకుండా మందలించేటట్టు సవరణ ఒప్పించడానికి ప్రయత్నం ప్రారంభించారు.

స్పీకర్ కార్ల్ ఆల్బర్ట్, జుడీషియరీ కమిటీ చైర్మన్ పీటర్ రోడినో, కొంతమంది ప్రముఖ రిపబ్లికన్లు ఆ ప్రతిపాదనను వెంటనే వ్యతిరేకించారు. మందలించడం జరిగితే ప్రెసిడెంట్ నిక్సన్ సభలో కొన్ని పొగడ్తలకు అవకాశం వుంటుంది.

ఈ తీర్మానంపై మందలించడమా, ఇంపీచ్ చేయడమా అన్నదానిపై కాంగ్రెసు సభ్యులు ఏదో ఒక దానిని ఎన్నుకోవడానికి ఏలు కలుగుతుందని రిపబ్లికన్ సభ్యులు శ్రీ సిండ్లే నిన్న సమావేశంలో అన్నారు.

మొదటిసారిగా ప్రెసిడెంట్‌ను ఇంపీచ్ చేయడం తీర్మానంపై తీర్పును ఆగస్టు 19వ తేదీన ప్రారంభించడానికి ప్రతినిధుల సభ నాయకులు అంగీకరించారు.

సభకాలం తుది విచారణ యింకా రూపొందించవలసి వున్నప్పటికీ, ఈ తుది శాసన సంపుటనను తెలియజేస్తే, రేడియోలో ప్రసారం చేయడానికి అనుమతించే విషయం కాయంగా కన్పిస్తున్నది.

ఈ తీర్మానంపై సాధారణ తర్జన మూడు ఎనిమిదో అయిపోతాయి. ఇంపీచ్‌మెంట్ విషయంపై ఓటు చేయడానికి మూడు, నాలుగురోజులు కేటాయించడం జరుగుతుందని. ఉభయపక్షాల నాయకులు శాస్త్రీయంగా ఆమోదించిన ఎన్నికలను బట్టి తెలుస్తున్నది.

మరి 13 రోజుల అప్పగింత

ప్రెసిడెంట్ నిక్సన్ న్యాయవాదులు మరి 13 వాటర్‌గేట్ టేపులను నిన్న జిల్లా జడ్జి జాన్ జె. సిరికాకు అప్పగించారు.

మాజీ వైట్‌హౌస్ సలహాదారునికి జైలుశిక్ష

వాటర్‌గేట్ వ్యవహారాన్ని కప్పిపుచ్చడంలో పాత్ర వహించినందుకు మాజీ వైట్‌హౌస్ సలహాదారు జాన్ డీన్‌కు ఒకటి నుంచి నాలుగు సంవత్సరాలవరకు జైలుశిక్ష విధించారు.

ఆధునిక దృష్టితో సమస్యల పరిష్కారం

ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవ సభలో విద్యార్థులకు కేంద్రమంత్రి శ్రీ ధార్ హితవు

విశాఖపట్టణం ఆగస్టు 3 — సమస్యల పట్ల అనుదాకంగా వస్తున్న దృక్పథాన్ని విశాలపరిచి ఆధునిక కోణంలో అవలంబించాలని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా విద్యార్థులకు హితవు చెప్పారు.

వివాహ విషయంలోగాని, యూనివర్సిటీల స్నాతకోత్సవాలపట్లగాని ఏ సమస్య పట్లనైనా ఆధునిక దోరణి అవసరమని ఆయన వివరించారు.

సమాజంలో యథార్థ పరిస్థితులను, సాంప్రదాయిక దృష్టితోగల అంతరాలను వివరించారు.

నేడు మనం ఎదుర్కొంటున్న యథార్థ పరిస్థితులను గమనించవలసిందిగా యువకులకు శ్రీ ధార్ హితవు చెప్పారు

యూనివర్సిటీలు విద్యాబోధనలో శేషలం "టెక్నిక్"లను మాత్రమే విద్యార్థులకు బోధిస్తున్నాయని. ఆధునికమైన విలువలను బోధించడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు.

విశ్వవిద్యాలయాలు ప్రజల జీవితంలో సంపూర్ణ పాత్రను నిర్లక్ష్యభావంతో వ్యవహరిస్తున్నవని, సమాజంలో పరిణామాలకు కారణభూతమైన శక్తులకు, సంఘటనలకు దూరంగా వుంటున్నవని కేంద్ర మంత్రి విమర్శించారు.

మేధావివరం అని తుల పరిణామగతి, ఆలోచనా పరిణతి గురించి ఆయన ప్రస్తావించారు. దేశస్వాతంత్ర్యానికి పూర్వం మేధావుల పాత్ర గురించి కూడా ప్రస్తావించారు.

నేడు మేధావులు ప్రజా ఉద్యమాలలో స్వయంగా పాల్గొనడమేగాక ప్రజల మూఢ విశ్వాసాలను పోగొట్టడానికి యత్నించాలని. మూఢ నమ్మకాలను ప్రోది చేయవలెనని శ్రీ ధార్ సూచించారు.

పారిశ్రమిక, సాంస్కృతిక విలువలలో మార్పులకు అనుగుణంగా సైన్సు, టెక్నాలజీల ఆధారంగా సాంఘిక ఆర్థిక వ్యవస్థలో మార్పులు అవసరమని ఆయన అన్నారు.

ఉదాహరణకు కులం. సైన్సు జీవితంలో ఎ మాత్రం పొసగనివని అన్నారు.

బెలూచీలకు భుట్టో హెచ్చరిక– అక్టోబర్ 15 లోగా లొంగిపోవాలని

న్యూఢిల్లీ, ఆగస్టు 3— అక్టోబరు 15 నాటికల్లా ఆయుధాలు విసర్జించి, లొంగిపోవలసిందిగా బెలూచిస్తాన్‌లో నిర్బంధగుణాలు దాడులకు శ్రీ భుట్టో హెచ్చరిక చేసినట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

"బెలూచిలో జరుగుతున్న పోరాటం ఆయుధాలు విసర్జించి లొంగిపోవడమే" అని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో హెచ్చరిక చేసినట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

"బెలూచిలో జరుగుతున్న పోరాటం ఆయుధాలు విసర్జించి లొంగిపోయినట్టయితే వారిని క్షమించగలమని చెప్పారు.

బెలూచిస్తాన్‌లో బాంబులు పేలడమన్ని ఆయన విమర్శించారు. అయితే తప్పుగుణాలు దాడులు తమ కార్యకలాపాలను విరమించనట్టయితే ప్రభుత్వం వాటిని తీసుకోగలదని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ దళాలకు లొంగిపోని పక్షంలో వారికి గట్టి స్థావరాలుగా వున్న కొండ ప్రాంతాలపై బాంబులు వేయాలనుకున్నట్లు శ్రీ భుట్టో తెలియజేశారు.

సభ జరుగుతున్న ప్రాంతానికి సమీపంలో జరిగిన పెద్ద ప్రేలుడువల్ల కొంత సేపు బహిరంగసభకు అంతరాయం కలిగింది.

ఇప్పటివరకు, ప్రభుత్వశాఖ కొంత ఓర్పుతో వ్యవహరించింది. తప్పుగుణాలు దాడులు తమ కార్యకలాపాలను కొనసాగించినట్లయితే, పూర్తి శక్తితో వారిని ఎదుర్కొనవలసివుంటుందని కూడా శ్రీ భుట్టో అన్నారు.

బెలూచిస్తాన్‌లో 12 రోజులపాటు జరిపిన ఎదురుకాల్పుల మధ్యంగా శ్రీ భుట్టో ఈ సభలో ప్రసంగించారు.

కాండుంగ్ సూత్రాలైన కొంతియాన సహజీవనం, ఇతర దేశాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోనకపోవడం అనేదాంగా అప్పటివారితో ద్వేషభావంలేని విధి నిర్వహణనని ఆయన అన్నారు.

భారతదేశపు యూరేనియం విషయం ప్రస్తావించి, ఆ దేశంతో తమకు "మంచి" సంబంధాలు వున్నాయని శ్రీ భుట్టో చెప్పారు.

చిత్తూరులో గ్యాస్ కంపెనీ దగ్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

చిత్తూరు, ఆగస్టు 3 — గతవారం 29వ తేదీ అర్ధరాత్రి సమయం 1.30 గంటలకు చిత్తూరు మదనపల్లిలోని శ్రీ కలవకుంట కంఠం రెడ్డి భవనంలోని ఇండేన్ గ్యాస్ కంపెనీవారి అంగడి అగ్ని ప్రమాదానికి గురయినది.

తలుపులను పగలగొట్టుకొని, గోడలను చీల్చుకొని ఏలిందర్లు వీధిలో పడినాయి. ఏలిందర్లు ప్రేలుడు శబ్దం సుదూరాలవరకు వినిపించినది. ప్రజలు భయభ్రాంతులై పోయారు. ఎదురింటి కిటికీ ఊడిపడినది. ప్రక్కనవున్న షాపు ఉనికి తెలియకుండా పోయినది. పైనమోర్డింగ్, అపైనవుంతస్తుపై గల పెంకులు నువ్వుగింజలవలె ఎగిరి పోయాయి. భవంతి నాశనమై పోయింది.

రెండు – మూడు మీటర్ల దూరానగల బాలాజీ లాడ్జి క్రిందినుంచి పైవరకు మనిషి పోయినది. ఇనుప తలుపులు ముక్కలు ముక్కలై పోయాయి. కుర్చీలు, మేజాలు ముద్దలు కట్టుకుపోయాయి.

ఏలిందర్లు ముక్కలవల్ల గాయపడిన హెడ్ పోస్టాఫీసు బాచిమన్ శ్రీ పాపన్న, బస్ స్టాండు కూలీ శ్రీ మనోహరు అనుమర్తలో చికిత్స పొందుతున్నారు.

పై అంతస్తులో ఉన్న వివేకానంద లైబ్రరీ ఉనికి కనిపించలేదు. ఆ అంతస్తులో ఉన్న మరికొన్ని రికార్డులు అగ్నికి ఆహుతై పోయాయి.

అంతకుముందు రోజున వర్షం పడడం, వాతావరణం చల్లగా వుండడం ప్రమాదం రాత్రి జరిగడంవల్ల చిత్తూరుకు పెద్దగండం తప్పిపోయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రిజర్వు పోలీసులు, అగ్నిమాపకదళం వారు మంటలను అదుపులోకి తెచ్చారు.

ప్రక్కనవున్న మహాలక్ష్మి వర్సిలైజర్స్ వారికి కూడా దీనివల్ల నష్టం వాటిల్లినది.

ఎమ్. ఎల్. శ్రీ రాగాల, డి. ఎమ్. ఎల్. శ్రీ నీలకంఠరావు, ఎ. ఐ. శ్రీ రంగన్న ఎమ్. ఎల్. సి. లు సర్వ శ్రీ రంగయ్య, యోగానంద రావు, అప్పిరెడ్డి ప్రమాదం జరిగిన చోటును పరిశీలించారు. దర్యాప్తు జరుగుతున్నది.

తమిళనాడులో విద్యుత్ కోత తగ్గింపు

మద్రాసు, ఆగస్టు 3— తమిళనాడులో పరిశ్రమలకు విద్యుత్ కోతను 60 నుంచి 40 శాతానికి తగ్గించారు.

రాష్ట్ర విద్యుత్శక్తి శాఖ మంత్రి శ్రీ టి. సి. రామన్ నేడు ఈ విషయం ప్రకటించారు. రిజర్వాయరులలో నీటిమట్టం పెరిగి, ఎమ్మార్ తర్మల్ స్టేషనులో విద్యుత్ పరిస్థితి మెరుగుపడినందువల్ల ఈ తగ్గింపు సాధ్యపడినట్టు ఆయన చెప్పారు.

ప్రస్తుత సమస్యల పట్ల ప్రతిపక్షాల సంకుచిత దృష్టి

అహమ్మదాబాద్ సభలో ప్రధాని నిశిత విమర్శ

అహమ్మదాబాద్, ఆగస్టు 3— దేశం ఎక్కడ సమస్యలను ఎదుర్కొంటున్న సందర్భంలో ప్రతిపక్షాలు సంకుచిత దృష్టితో వ్యవహరిస్తున్నందుకు ప్రధాని ఇందిరా గాంధీ నేడు తీవ్రంగా దుయ్యబట్టారు.

సమస్యలను ఎదుర్కొనడంలో దేశాన్ని పటిష్టం చేయడానికి గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించవలసిందిగా కాంగ్రెసువారికి ఆమె సలహా ఇచ్చారు.

ప్రధాని ఇందిరా గాంధీ కాంగ్రెసు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సమస్యలను అధిగమించడానికి ఉత్పత్తి పెంచడం అందరికు సమానంగా పంచడం ఒకటే మార్గమని అన్నారు.

దేశంలో ఎదురవుతున్న పేదరికపు లాంటి సమస్యలకు కొంత పరిష్కారం ప్రధాని అంగీకరించారు

అయితే, ఉత్పత్తి పెంచడానికి పూనుకోకుండా కనీస ప్రమాణంలో జీవనయోగిలవడానికు ఆమె విధానం పనికిరాదన్నారు.

ప్రజలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు తెలియజెప్పడానికి కాంగ్రెసు కార్యకర్తలు కృషిచేయవలెనని ప్రధాని శ్రీమతి ఇందిరా పిలుపునిచ్చారు

13 మంది అరెస్టు

నవనిర్మాణ సమితి నాయకులు 13 మందిని నేడు అరెస్టు చేశారు. ఎనిమిదవ మంత్రి బర్తరఫ్ చేసిన విద్యార్థి నాయకుడు జీవితాంతం నిర్బంధంగా నిరసించింది

డాక్టర్లకు ప్రత్యేకమైన ఆహారం అందజేస్తున్నారని. మాంసం, చేపలు ఇస్తున్నారని డాక్టర్లను చి ఈ విషయమై ఎట్టి ఫిర్యాదు రాలేదని మంత్రి చెప్పి వున్నారు.

సంపన్న విశాఖపట్నం విభాగం అధ్యక్షుడు శ్రీ డి. వి. సుబ్బరామయ్య ఎన్నికను ప్రకటించారు. డాక్టర్లకు ప్రత్యేకంగా ఆహారం తయారుచేయలేదని స్పష్టం చేశారు. రోగులకు ఏదో ఆహారమే డాక్టర్లకు పంపిస్తున్నారని. డాక్టర్ల ఆహారంపై ఎంత ధనం వ్యయం చేయగలరో మారి రెండెంటికీ కాగానే. మరి పరిశీలించి ఇక్కడ తెలియదని ఆయన చెప్పారు.

ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నో సార్లు తెలపడం జరిగింది. ఆ ఆహారాన్ని కాలి ముట్టడం లేదని శ్రీ సుబ్బరామయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

సర్దార్ పటేల్ జయంతి

సర్దార్ పటేల్ శత జయంత్యుత్సవం సందర్భంగా త్వరలో జాతీయ స్థాయిలో తన వాయుత్సవ కమిటీ ఎన్నికలవని ఆమె ప్రకటించారు.

పూనా ఆగమనం

పూనా, ఆగస్టు 3— ప్రధాని శ్రీమతి ఇందిరా నేడు అహ్మదాబాద్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

కింగ్ జార్జి ఆసుపత్రి డాక్టర్లకు ఆహారం

మంత్రి ప్రకటనపై డాక్టర్ల ఖండన

విశాఖపట్నం, ఆగస్టు 3— కింగ్ జార్జి ఆసుపత్రి డాక్టర్లకు అందజేస్తున్న ఆహారం విషయమై ఇటీవల శాసనసభలో ఆరోగ్య మంత్రి చేసిన ప్రకటనను ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సంఘం విశాఖ ఎన్టీఆర్ తీవ్రంగా ఖండించింది

డాక్టర్లకు ప్రత్యేకమైన ఆహారం అందజేస్తున్నారని. మాంసం, చేపలు ఇస్తున్నారని డాక్టర్లను చి ఈ విషయమై ఎట్టి ఫిర్యాదు రాలేదని మంత్రి చెప్పి వున్నారు.

సంపన్న విశాఖపట్నం విభాగం అధ్యక్షుడు శ్రీ డి. వి. సుబ్బరామయ్య ఎన్నిక ప్రకటనచేస్తూ డాక్టర్లకు ప్రత్యేకంగా ఆహారం తయారుచేయలేదని స్పష్టం చేశారు. రోగులకు ఏదో ఆహారమే డాక్టర్లకు పంపిస్తున్నారని. డాక్టర్ల ఆహారంపై ఎంత ధనం వ్యయం చేయగలరో మారి రెండెంటికీ కాగానే. మరి పరిశీలించి ఇక్కడ తెలియదని ఆయన చెప్పారు.

ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నో సార్లు తెలపడం జరిగింది. ఆ ఆహారాన్ని కాలి ముట్టడం లేదని శ్రీ సుబ్బరామయ్య తమ ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలు

పాల్గొనరాదని భారత కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3— రాష్ట్రపతి ఎన్నికలలో పాల్గొనరాదని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి నిర్ణయం గురించి శ్రీ మోహిత్ సేన్ పత్రికల వారికి వివరిస్తూ కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వి. వి. గిరిని "మితవాదం విషయం మేగుదూపి అభ్యర్థిగా" ఎరిగ బోందారని అన్నారు.

ప్రతిపక్షం అభ్యర్థి శ్రీ త్రిదిబ్ చౌధురి "మితవాద శక్తులు ఏలబెట్టిన" అభ్యర్థిగా కమ్యూనిస్టు పార్టీ అభిప్రాయపడింది.

అందుచేత ఎవరికి మద్దతునివ్వరాదని కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం గైకొన్నది

మితవాద, అతివాద శక్తుల మధ్య తీవ్ర మవుతున్న సంఘర్షణ దృష్ట్యా రాష్ట్రపతి ఎన్నికను చూడాలని, అంతేగాని, వేరుగా చూడరాదని పార్టీ ప్రతినిధి అన్నారు.

ప్రభుత్వం కడచిన ఎన్నికలలో ప్రజల తీర్పును వమ్ముచేసిందని, గుత్తి నిర్ణయాలకు, లాభాపేక్షలకు, అత్యధిక నిల్వదార్లకు లొంగిపోయిందని అన్నారు.

ప్రభుత్వం కడచిన ఎన్నికలలో ప్రజల తీర్పును వమ్ముచేసిందని, గుత్తి నిర్ణయాలకు, లాభాపేక్షలకు, అత్యధిక నిల్వదార్లకు లొంగిపోయిందని అన్నారు.

మేధావివరం అని తుల పరిణామగతి, పరిణతి ఒక్కటే సరిపోదని, ఆధునికమైన విలువలను పాటించడం, ఆధునికమైన దృక్పథం కలిగివుండడం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ పరిస్థితి దృష్ట్యా అధికారపక్షం అభ్యర్థిని కమ్యూనిస్టుపార్టీ వమర్థించే సమస్యలేదని అన్నారు.

రైతులవద్ద ఆహారధాన్యాల నిల్వ

తమిళనాడు ప్రభుత్వం ఆంక్ష

మద్రాసు, ఆగస్టు 3— ఒక కుటుంబం మూడు నెలల అవసరాలకు మించి రైతులు ఆహారధాన్యాలు నిల్వవుండుకోరాదని తమిళనాడు ప్రభుత్వం నేడు ఉత్తర్వులిచ్చింది.

ముఖ్యమంత్రి కే. ఎం. కరుణానిధి ఈ విషయం ప్రకటిస్తూ, ఉత్తర్వును ఉల్లంఘించి వారిపై ఆకస్మిక ఛిద్రాలు జరుపుతామని అన్నారు.

ఈ ఉత్తర్వు తప్పనిసరి పరిస్థితి కలిగించిందని ప్రభుత్వం తెలియజేసింది.

కొంతేరు

"ఈ రూపాయినోటు నలగకుండా, కొత్తదిగా వుంటే అనుమానంగా వుంది. ఏమను కోకుండా రాస్త నలిగిన పాత నోటు వుంటే ఇవ్వండిసార్!"

వెనుకబడిన వర్గాలవారి పిల్లలకు ఫీజు మినహాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 3 — రాష్ట్రంలో చదివిన వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు, వారి తలిదండ్రులు లేక సంరక్షకుల వార్షిక ఆదాయం 3600 రూపాయలకు మించని పక్షంలో, 1974–75నుంచి ఈ క్రింది సమస్తాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

పాఠశాల విద్యకు సంబంధించి ఆటల ఫీజు, లైబ్రరీ ఫీజువంటి ప్రత్యేక ఫీజులు, మెడికల్ ఫీజులు అన్ని ఉన్నత విద్యా సంస్థలు, వృత్తి విద్యకు సంబంధించిన కోర్సులకు ఫీజులుచి మినహాయింపు యిస్తారు.

ఆదాయానికి సంబంధించి లెక్కలకు కి పరిమితిని తప్పనిసరి పరిసర్టిఫికేట్లు సృష్టించి స్కాలర్‌షిప్‌లు. ఇతర విద్యా సంబంధమైన మినహాయింపులు పొందిన వ్యక్తులపై కఠిన చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు ఆదేశించింది.

అలాంటి విద్యార్థులకు అడ్మిషన్ నిరాకరించడం లేదా ఎడాదికి సగకుండా విద్యా సంస్థ నుంచి బహిష్కరించడంగాని చేస్తారు.

ఈ ఉత్తర్వు తప్పనిసరి పరిసర్టిఫికేట్ సృష్టించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారికి కూడా వర్తిస్తుంది.

అన్నా థామస్ మెమోరియల్ స్కూలు

గవర్నరుపేట (గ్లాస్కో కంపెనీ ఎదుట) విజయవాడ–2

7వ తరగతి బాలికలు మార్చి పరీక్షలకు, 10వ తరగతి తప్పిన బాలికలు అక్టోబరు లేక మార్చి పరీక్షలకు హాజరు అయ్యేందుకు పాయంత్రం తరగతులు నిర్వహించబడును.

6 & 7 (తెలుగు మీడియం) రెగ్యులరు తరగతులలో చేరగోరువారు (బాలికలు మాత్రమే) వెంటనే ప్రిన్సిపాల్‌ను సంప్రతించండి.

జి. సుమిత్ర, M.A., BT
ప్రిన్సిపాల్.

గొప్ప సదవకాశము.

ది గుడివాడ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం. 1482 రు గుడివాడ

1973–74 సం॥ లాభం రు. 1 లక్షకు పైన
బ్యాలెన్సు రిజర్వు రు. 94 లక్షలపైన

కాపు { హెడ్ ఆఫీసు: 26శా
బ్రాంచి: 5శా

1-8-74 నుండి పిక్సెడ్ డిపాజిట్లపైన వడ్డీరేటు పెంపుదల

ఈ బ్యాంకు ఇన్సూర్డ్ బ్యాంకుగా గుర్తింపబడి ఏటి డిపాజిటుదారు రు. 10 వేల రూపాయల మేరకు D. I. C. వారి రక్షణ కలదు.

3 నెలలకు	6 నెలలకు	12 నెలలకు	24 నెలలకు	36 నెలలకు	48 నెలలకు	60 నెలలు అపైన
5–75	6–50	8–00	8–50	9–00	9–50	10–00

ప్రతి మూడు మాసములకు వడ్డీ యివ్వబడును

ఎ.వి.ఆర్. విశ్వనాధరావు, కార్యదర్శి. వడ్లమూడి బుల్లిఆదినారాయణ, ప్రెసిడెంటు.

1974 ఆగస్టు 4 ఆదివారం	1974 ఆగస్టు 5 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర శ్రావణ బ॥ పౌర్ణమి: ఉ॥ 9.57 ధనిష: రా॥ 12.15 వర్జ్యం: లేదు	శ్రీ ఆనంద నామ సంవత్సర శ్రావణ బ॥ విదియ: ఉ॥ 11.51 శతభిష: రా॥ 2.42 వర్జ్యం: ఉ॥ 8.13 నుంచి 5.59 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

కాగితం కరవు

ఈ రోజులలో కొరతలేని వస్తువు లేదు. ధరలు పెరగని వస్తువు లేదు.

న్యూస్‌ప్రింట్ కొరత నిరుడు ప్రారంభమైంది. ఇప్పుడు మామూలు కాగితానికి కొరతః ఉత్పత్తి తగ్గలేదు. వాడకం ఏమంత పెరగలేదు. ఇదివరలో విదేశాలకు ఎగుమతి అయ్యేది; ఇప్పుడు అదికూడా లేదు. అయినా, కాగితానికి విపరీతమైన గిరాకీ ఏర్పడింది. ఎందువల్ల? ఎవరూ సరైన సమాధానం చెప్ప లేకపోతున్నారు.

కాగితం కరవువల్ల ముందుగా దెబ్బతగిలింది పాఠ్యపుస్తకాల ప్రచురణకు. సకాలంలో పాఠ్యపుస్తకాల ముద్రణ జరగనందున ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో పాఠశాలల, కళాశాలల పునఃప్రారంభాన్ని వాయిదా వేయవలసి వచ్చింది కూడా.

ఇక సాధారణ పుస్తకాల(జనరల్‌బుక్స్) ప్రచురణ సంగతి చెప్పనక్కరలేదు. దేశవ్యాప్తంగా ఈ రంగంలో క్రమంగా స్తబ్దత నెలకొంటున్నది. మాంద్యం ఏర్పడుతున్నది.

ఒకప్పుడు దొరికినంత ధారాళంగా ఈనాడు ప్రచురణకర్తలకు ప్రింటింగ్ పేపర్ లభ్యం కావడంలేదు; ఒకప్పుడు దొరికినంత సరసమైన ధరలకు లభ్యం కావడంలేదు; పెచ్చు ధర పెట్టినా ఒక్కొక్కసారి లభ్యం కావడంలేదు.

నిరుడు 25 నుంచి 30 రూపాయల వరకు ధరపెడితే డబుల్‌క్రౌన్ రీమ్ లభ్యం అయ్యేది. కిందటి జనవరినాటికి అది నలభై రూపాయలైంది. ఆ తర్వాత నెలనెలకి కాదు, వారం వారానికి, రోజురోజుకి ధరపెరిగింది ఇప్పుడు రీము 80 రూపాయలు పెట్టినా దొరకడం కష్టంగా వున్నది.

ఇంతింత పెచ్చు ధరలుపెట్టి ఏ ప్రచురణకర్త అయినా ఏ విధంగా ప్రచురణ వ్యాపారాన్ని కొనసాగించగలడో తెలియడంలేదు. కాగితంతోపాటు బ్లాకులు, ఇంకులు, తదితరమైన ప్రింటింగ్ సామగ్రుల ఖరీదులు, ప్రింటింగ్ రేట్లు కూడా పెరిగాయి వీటిని తట్టుకొనడానికి ప్రచురణకర్తలు పుస్తకాలకు హెచ్చు వెలలను పెట్టవచ్చు. కాని, ఒక పరిమితిని మించి వెలపెడితే పుస్తకాలు అమ్ముడుపోవు. మనదేశంలో చౌక వెలలకైనా పుస్తకాలు కొని చదివే అలవాటు తక్కువ అయినప్పుడు హెచ్చు వెలలకు కొనడం మరింత తక్కువగా జరుగుతుంది.

ఈ పరిస్థితి ఏర్పడ్డానికి కారణం కాగితం వ్యాపారం స్పెక్యులేటర్ల చేతిలోనికి పోవడమేనని, వారే కృత్రిమంగానేటికొరతను సృష్టించారని భారతీయ ప్రచురణకర్తల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ శ్యాంలాలీగుప్త ప్రకటించారు. కాగితాన్ని అత్యవసర వస్తువుగా ప్రకటించి, దానికి సరసమైన ధరలను నిర్ణయించాలని, పూర్వపు వినియోగాన్నిబట్టి ప్రచురణకర్తలకు కోటాలను నిర్ణయించాలని ఆయన కోరారు. వ్యాపారస్తులు కాగితం ధరలను ఇచ్ఛవచ్చినట్టు పెంచివేస్తుండగా తనకేమీ ఎట్టనట్టు మిన్నకున్నప్రభుత్వం ఈ సూచనలను ఇప్పుడైనా మన్నించగలదని ఆశించాలి.

మన రాష్ట్రంలో రెండు పేపర్ మిల్లులు- రాజమండ్రిలో ఒకటి, సిర్‌పూర్‌లో మరొకటి- వున్నాయి. వీటిలో ప్రభుత్వానికి వాటాలున్నాయి. ఈ మిల్లులలో ఉత్పత్తి అవుతున్న కాగితంలో రాష్ట్రావసరాలకు పోను మిగిలిన దాన్ని అన్యరాష్ట్రాలకు పంపడానికి అనుమతించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? ఆ విధంగా చేస్తే తనిసం మన రాష్ట్రానికి కాగితం కొరత వుండదుగదా?

కాగితం ఉత్పత్తికి, వినియోగానికి సంబంధించిన రెండు ఉత్తర్వులను శుక్రవారంనాడు భారత ప్రభుత్వం జారీచేసింది. వీటివల్ల ఉత్పత్తి తగ్గకుండా దుబారా జరగకుండా అరికట్టవచ్చునేమోగాని, వ్యాపారస్తులు యథేచ్ఛగా పెంచివేసిన ధరలు ఏ విధంగా తగ్గుతాయో తెలియదు.

పుస్తక ప్రచురణ దెబ్బతింటే జాతి మానసికవికాసానికే విఘాతం కలుగుతుంది. ఇది ప్రభుత్వం తీవ్రంగా పరిగణించదగిన సమస్య.

సైప్రస్ సమస్య పుట్టుపూర్వోత్తరాలు

సైప్రస్‌లో యుద్ధవిరమణను అనలు పరతంత్రతతో అక్కడ మకారియోస్ ప్రభుత్వాన్ని కూలద్రోసిన కొంప్పన్ ప్రభుత్వం వెనుదొలగింది. అలాగే ఈ తిరుగుబాటుకు పోషకులైన సైనిక ప్రభుత్వం కూడా కూలిపోయింది. ఇదంతా టర్కీ జోక్యంవల్ల సాధ్యమైనది.

గ్రీస్‌లో సైనిక ప్రభుత్వం స్థానంలో కారామాన్‌లిస్ ప్రధాని అయ్యాడు. మకారియోస్ మిత్రుడు క్లెరిడిస్ సైప్రస్ అధ్యక్షుడు అయ్యాడు. మకారియోస్ పలాయనంచేసి, విదేశాలలో ఆశ్రయం పొందాడు. గ్రీస్‌లో సైనిక ప్రభుత్వం మకారియోస్‌ను సైప్రస్ అధ్యక్షుడుగా గుర్తించింది.

సమితి సకాలంలో జోక్యం కలిగించుకోవడం వల్ల సైప్రస్‌లో పెంటన్ యుద్ధవిరమణ జరిగింది. ఇందుకు అమెరికా, బ్రిటన్‌లు ఇదివరకే ప్రయత్నించాయి. రష్యాకూడా ఈ ప్రతిపాదనను బలపరిచింది. యుద్ధవిరమణ జరగకపోతే, యుద్ధం యూరప్ ఖండానికి కూడా వ్యాపించేదేమో.

టర్కీ, గ్రీస్‌లు రెండూ 'నాటో' సభ్యరాజ్యాలే. రెండు "నాటో" సభ్యరాజ్యాల మధ్య యుద్ధం జరగడం ఇష్టం లేనందువల్ల బ్రిటన్, అమెరికాలు జోక్యం కల్పించుకున్నాయి.

పూర్వచరిత్ర

సైప్రస్ టర్కీకి 40 మైళ్ళ దక్షిణాన, సిరియా లెబనాన్‌లకు 60 మైళ్ళ పశ్చిమాన వున్నది. ఈ దీవి వైశాల్యం 3672 చదరపు మైళ్ళ జనాభా ఏడు లక్షలు. వీరిలో 80 శాతం గ్రీకులు (క్రైస్తవులు), 17 శాతం టర్కిష్ ముస్లిములు. అనగా సైప్రియట్స్ మూడోతరమే. క్రీస్తుపూర్వం 1400 ప్రాంతాలలో సైప్రస్ గ్రీస్‌కు చెందిన కాలనీ. ఆ తరువాత అది అస్సీరియన్లు, ఈజిప్షియన్లు, పర్షియన్ల పాలనలో వుండేది. 1570 లో దాన్ని ఒట్టోమన్ టర్కీలు ఆక్రమించారు.

1914 లో దాన్ని బ్రిటన్ టర్కీనుంచి ఆక్రమించుకున్నది. 1960 వరకు అది బ్రిటిష్ ఆక్రమణలో వే వున్నది.

సైప్రస్ ప్రజలు తమకు స్వాతంత్ర్యం కావాలని కోరారు. బ్రిటన్ "విభజించి పాలించే" విధానాన్ని అవలంబించింది. ఇందువల్ల, సైప్రస్‌లోని గ్రీక్, టర్కిష్ ప్రజలమధ్య అనేక కొట్లాటలు జరిగాయి. ఇండియాలో వలె ముస్లిం లీగ్‌వలె సైప్రస్‌లోని టర్కీ జాతీయులు కూడా దానిని విభజించాలని కోరారు. కాని, ఇది ఆమోదించబడినందున 1960లో సైప్రస్ నుంచి బ్రిటన్ వైదొలగింది. సెక్యులర్ భావాలుగల స్వాతంత్ర్యయోధుడు మకారియోస్ స్వతంత్ర ప్రజాస్వామిక సైప్రస్ ప్రభుత్వానికి అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు.

ఇప్పటి కథ

అయితే, జోక్యంలో రెండు వర్గాల ప్రజలమధ్య ఉద్రిక్తత వచ్చలేదు. సైప్రస్‌ను రెండు భాగాలుగా విభజించి, గ్రీక్ భాగాన్ని గ్రీస్‌లోనూ, టర్కిష్ భాగాన్ని టర్కీలోనూ విలీనం చేయాలని రెండు వర్గాలు కోరుకున్నాయి అయితే, సైప్రస్‌కు స్వతంత్ర ప్రతిపత్తి వుండాలని పన్నెండేళ్ళ పంచవర్షాలకాలం మకారియోస్ కృషి చేశాడు.

ఈ ప్రయత్నాలన్నీ వమ్మయి పోయినాయి.

శ్రీ రామ్ సహాయ్ పాండే
ఎం. పి.

సైప్రస్‌లో బ్రిటిష్, అమెరికన్ స్థావరాలు ఏర్పడ్డాయి. సైప్రస్‌లో నాటో "రాజ్యాల సైన్యం వచ్చి వెలా "శాంతిసేన"గా వుండాలని ఒకప్పుడు బ్రిటన్ ప్రతిపాదించింది. ఇందుకు గ్రీక్, టర్కీ పక్షాల ప్రతినిధులు ఆమోదించారు. కాని, మకారియోస్ అంగీకరించలేదు. సమితి ప్రతినిధిగా థాంత్ తమ సేనని జనరల్ గ్యాని సైప్రస్ పంపాడు. కాని, ఇరు పక్షాల మధ్య సామరస్యం కుదరలేదు.

సైప్రస్ రాజ్యాంగాన్ని రద్దయి ఏ సమయంలోనైనా దీని రక్షణకు గ్రీస్ తన అనుపజ్ఞులైన సైనికాధికారులను పంపవచ్చునని అంగీకరించబడింది. ఇందువల్ల సైప్రస్‌లోని పదకొండువేల మంది నేషనల్ గార్డు అసలైన గ్రీక్‌లే అయినారు.

"మిడిటరేనియన్ కాస్ట్రో"

పోతే ఈ సందర్భంలో ఒక విషయాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలి. మకారియోస్ అంటే అమెరికాకు ఎప్పుడూ యిష్టంలేదు. ఆయనను "మధ్యధరా సముద్రపు కాస్ట్రో"గా అమెరికా ఒకసారి అభివర్ణించింది. కాగా, తాను మకారియోస్‌కు ఉద్యోగం చేస్తానా ఫరవాలేదని గ్రీస్ అనుకున్నది. తదనుగుణంగా 1974 జూలై ప్రారంభం నుంచి ఎథెన్స్ గార్డు అధీనంలో మకారియోస్ ఉత్తర్వులను బాహాటంగా ధిక్కరించడం మొదలు పెట్టాడు. చివరికి జూలై 18 వ తేదీన వారు మకారియోస్‌ను తొలగించారు.

ఈ తిరుగుబాటుకు తోడ్పాటుగా గ్రీస్ తన సైన్యాలను పంపింది. జూలై 20 న టర్కీ కూడా తన సైన్యాలను పంపింది. ఈ ఒప్పందం ప్రకారం సైప్రస్ పార్శ్వభాగాలు కావాలని బ్రిటన్, గ్రీస్, టర్కీ కావాలి. అది గ్రీస్‌తోకాదు. టర్కీతోగాని విలీనం కాకుండా చూడాలి. గ్రీక్ సైన్యానికి మూడింతలు టర్కీ సైన్యం వున్నది. అందువల్ల, టర్కీ సైప్రస్‌లో కొన్ని భాగాలను ఆక్రమించుకున్నది. సైప్రస్‌పై దాడికి గ్రీస్, టర్కీలు చేసుకున్న తీర్మానాలు అర్థరహితమైనవి. మకారియోస్ ఆ విధంగా.

ఏమైనా, సైప్రస్ విభజన ఒక్కటే ఆ సమస్యకు పరిష్కారమార్గమని అమెరికా, బ్రిటన్‌ల అభిప్రాయం.

రష్యా ప్రాతికూల్యం

అయితే ఇందుకు రష్యా సుముఖంగాలేదు. విభజన తరువాత గ్రీక్ భాగం గ్రీస్‌లో విలీనమైతే, మధ్యధరా సముద్రంలోని పెద్ద కీలకమైన దీవి నాటోకూటమి ఆధీనంలో వుండగలదు. ఇంతవరకు సైప్రస్‌ను మకారియోస్ తటస్థంగా వుంచగలిగాడు. గ్రీస్‌కు సైప్రస్ చాలా దూరంలో వున్నా, సైప్రస్ జనాభాలో 80 శాతం వున్న గ్రీకులు అది గ్రీస్‌లో విలీనం కావాలని కోరితే, ఎవరూ ఏమీ చేయలేరు

సైప్రస్‌లో అగ్రరాజ్యాలకు పరస్పర విరుద్ధమైన ప్రయోజనాలు వున్నప్పటికీ, అవి ఈ సమస్యపై యుద్ధానికి సిద్ధంగా లేవు. ఈ రాజ్యాలన్నీ మకారియోస్‌ను సైనిక పాలకుడిగా చూసినప్పటికీ, ఆయన పరిపాలనను పునరుద్ధరించడానికి ఏ రాజ్యం ముందుకు రాలేదు.

మూడు అవకాశాలు

కాగా, ఇప్పుడు మూడు పరిణామాలు జరగవచ్చు. మొదటిది టర్కీ, గ్రీస్‌ల మధ్య పోరాటం. రెండవది గ్రీస్ తిరోగమించవచ్చు. టర్కీ ముందుకు పోవచ్చు. అయితే, ఈ రెండింటిలో దేనికీ అమెరికా అంగీకరించక పోవచ్చు. కాగా, సైప్రస్ విభజన పరిష్కార మార్గంగా కనిపిస్తున్నది.

లేదా, టర్కీ, గ్రీస్‌లు తమ సైన్యాలను ఉపసంహరించుకుని, సమితి ఆధ్వర్యంలో అక్కడ స్వతంత్ర సైప్రస్ ప్రభుత్వం ఏర్పడవచ్చు. యుద్ధ విరమణ సులభంగానే జరిగిందికాని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారమార్గం మాత్రం కష్టంగానే కనిపిస్తున్నది.

వార్తలలోని వ్యక్తి

శ్రీ బి. డి. జట్టి

ఉప రాష్ట్రపతి పదవి మొత్తంమీద గవర్నర్లకే దక్కుతున్నది. డాక్టర్ రాధాకృష్ణన్ తరువాత ఉప రాష్ట్రపతి అయిన జాకిర్ హుసేన్, ఆ తరువాత ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి. ఆ పిమ్మట ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్- వీరందరు గవర్నర్లుగా వుండగానే ఉప రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థులైనారు.

పోతే, శ్రీ గిరి, శ్రీ జి. ఎస్. పాఠక్‌లు మైసూరు గవర్నర్లుగా వుండగా ఉపరాష్ట్రపతులైనారు.

ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ జట్టి కూడా గవర్నరే (ఒరిస్సా) అయన మైసూరు గవర్నర్ కాకపోయినా మైసూరుకు చెందిన గవర్నర్ ; భవిష్యత్తులో మైసూరు గవర్నరుగిరికి గిరాకీ పెరగవచ్చు.

శ్రీ జట్టికి వున్న కొన్ని ప్రత్యేక గుణగణాలతో పాటు ఆయనకు అదృష్టం కూడా కలిసి వచ్చినట్లున్నది. (పార్లమెంటులో కాంగ్రెసుకు సంపూర్ణమైన మెజారిటీ వున్నదికాబట్టి శ్రీ జట్టి ఎన్నిక భాయమనే చెప్పుకోవచ్చు)

ఇంతవరకు ఆయన వయస్సులో (62) ఎవ్వడు ఉప రాష్ట్రపతి కాలేదు. ఆయన యావద్భారతంలో ప్రవేశ పహించిన రాజకీయవేత్తకూడా కాదు. 1958-62 సంవత్సరాలమధ్య ఆయన మైసూరు ముఖ్యమంత్రి పదవిని నిర్వహించారు. అప్పట్లో ఆయన మైసూరులో ప్రముఖ వాయకుడైన శ్రీ నిజలింగప్పను త్రోసి రాజకీయ ముఖ్యమంత్రి కావడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. తిరిగి 1962 లో శ్రీ నిజలింగప్ప ముఖ్యమంత్రికాగా, తన మంత్రివర్గంలో శ్రీ జట్టికి చోటుకొనడానికి సహకరించగానే ఆయన నిరాకరించారు కాని, సమర్థుడు, చురుకైనవాడు, అనుకున్న పని అయ్యేవరకు విశ్రమించనివాడు అయిన శ్రీ జట్టికి శ్రీ నెహ్రూ జోక్యంపై మంత్రివర్గంలో చోటు కొనక నిజలింగప్పకు తప్పలేదు.

ఆ తరువాత మూడు సంవత్సరాలకు ఆయనకు రాజకీయ అజ్ఞాత వాసం వచ్చినా, కొంతకాలానికి ఆయన పుదుచ్చేరి లెఫ్టినెంటు గవర్నర్‌గా నియమింపబడ్డారు. అయితే, లెఫ్టినెంటు గవర్నర్‌గిరి చాలా చిన్నది. తరువాత ఆయన చిన్న రాష్ట్రమైన ఒరిస్సా గవర్నరుగా నియమింపబడ్డారు.

శ్రీ జట్టి చూసే, ఆయన ఎప్పుడూ ఏదో హడావుడిలో వున్నట్లు కనిపిస్తాడు. ఏపని అయినా త్వరగా జరిగిపోవాలని చురుకుతనం ఆయన ప్రత్యేకత. ఆయన చిన్న ముఖంపై "దాఫిన్ మీసం" ఒక ప్రత్యేకత

శ్రీ జట్టి విరాడంబరుడని పేరు పొందాడు. భవిష్యత్తులో ఆయనను మరే పదవి వరించవున్నదో వేచి చూడాలి.

—టి.

ముగ్గురు ప్రముఖులకు "కళాప్రపూర్ణ" బిరుదం

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈయేడు ముగ్గురు ఆంధ్ర ప్రముఖులను "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించింది.

వారిలో ప్రసిద్ధ గాయకుడు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణను కేంద్రం ఇంతవరకే "పద్మశ్రీ" బిరుదునిచ్చి సత్కరించింది.

ఎనిమిదవ యేటనుండే మనకు మధురంగా కరాటక సంగీతాన్ని ఆలపించడం అలవరచుకున్న ఈ గాయకుడు తన తొమ్మిదవ యేటనే ఆలిండియా రేడియోలో సంగీత కచేరి చేసి రసజ్ఞుల ప్రశంసలు అందుకున్నారు.

సంగీతకారుల కుటుంబంలో పుట్టిన బాలమురళి మొదట తన తండ్రి శ్రీ పటాలి రామయ్యవద్ద సంగీతపు ప్రథమ పాఠాలు నేర్చుకుని తరువాత ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు శ్రీ వాడపల్లి రామకృష్ణయ్యగారివద్ద శిక్షణ చేశారు

తన సతీమణి యేటనే శ్రీ బాలమురళి తెలుగులోనూ సంస్కృతంలోనూ కృతులను రచించింది. "జనకరాగ కృతిమంజరి" అన్న గ్రంథాన్ని ప్రచురించారు. ఇంకా "మురళీ

శ్రీ బాలమురళీకృష్ణ

రవళి" బాలమురళి తిల్లానాలు" మొదలైన సంగీత గ్రంథాలు ఆయన రచించి, అసంఖ్యాకమైన వరాలు, కృతులు, గీతాలు, తిల్లానాలు ఆయన కూర్చారు. "మహతి", "సుముఖం" అన్న కొత్త రాగాలను కూడా ఆయన సృష్టించారు. మృదంగం, కంజీరాది వాద్యాలలో కూడా ఆయన ప్రవీణులు

వాగ్గేయకారులలోనే పెక్కుమందికి తెలియని, వాటి అయన పాడనవేని ప్రజాభిమానప్రాయం చేయగలిగారు.

జ్ఞానానంద కవి

పెక్కు సన్మానాలు బిరుదులు పొందిన శ్రీ జ్ఞానానంద కవికి ఇప్పుడు "కళాప్రపూర్ణ" బిరుదు ఇవ్వబడుతున్నది.

శ్రీ మంగళగిరి మోతి జ్ఞానానంద కవి శ్రీకాకుళం జిల్లాలో ఒక చిన్న గ్రామానికి చెందినవారు.

చిన్నప్పుడు చదువుకొనడానికి అవకాశాలు తక్కువైనా ఈనాటి విజయవాడ వచ్చి అక్కడి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ అక్కిరాజు సత్యనారాయణ వంటి ప్రముఖుల ప్రోత్సాహంతో తనలోని కవితాశక్తి పెంపొందించుకున్నారు. దివాకర్ల, శాస్త్రి వంటి కవీంద్రుల ప్రశంసలు పొందారు.

విజయవాడనుంచి అయన కాకినాడ వెళ్ళి అక్కడి పెద్దలేంపే హెచ్చుకాలలో తెలుగు పండితుడుగా ఎంపికచేసి వారు అక్కడి వున్న రెండుసంవత్సరాలలో సుమారు అనేకగ్రంథాలలో రాసికొంటూనే ఎనలేని సేవ చేశారు.

ఆయన రచనలలో అధిక భాగం ఖండకావ్యాలు వాటిలో "పల్లకి", "విజయానిషేకం" "అవధానిషేకం" "ప్రతిభ" "అనుమతి" మొదలైనవి వున్నాయి.

ఇప్పుడు శ్రీ జ్ఞానానందకవి తన తరువాత తరానికి ఆధ్యాత్మం బోధిస్తూ తన సమయంలో అర్థప్రధానమైన సిద్ధాంతాలను గురించి కూడా ఆయన పరిశోధిస్తున్నారు.

శ్రీ కె. వి. ఎన్. అప్పారావు

శ్రీ శేషాద్రి వెంకట్రావు సింహ అప్పారావుగారు పండితులు, ఉత్తమ బోధకులు, దేశభక్తుడు.

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఈ విద్యాంసుడు వారణాసి యూనివర్శిటి నుంచి సంస్కృతంలో ఎమ్. ఎ. డిగ్రీ తీసుకున్నారు. కొన్నాళ్ళు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠంలో అధ్యాపకుడుగా చేరి, ఆయన విద్యాధికారిగా రిటైరు అయ్యారు.

గంగాలహరి వంటివి (సంస్కృతం, తెలుగు) కిటికి దిగారాదర (హిందీ నుంచి అనువాదం) బృందావనం, సమదరాపాత్రిసం మొదలైనవి ఆయన రచనలు.

శ్రీ అప్పారావు స్వాతంత్ర్యయోధుడు. 1941 లో వ్యక్తి సత్యాగ్రహోద్యమంలో జైలు అయన జైలుకు వెళ్ళారు.

పుస్తకాలు

"వెలుగులోనికి....."

[కవి: శ్రీ మాతలంపాటి గంగాధరం, ప్రచురణ: ఎస్. వి. సత్యనారాయణ, 14, బాక్ ఉస్మాన్ రోడ్, మద్రాసు-17. వెల: రు. 5.00.]

ఇంతకుముందే చీకటిమిండి..." అన్న కావ్య సంపుటిని ప్రకటించి, లబ్ధప్రతిష్ఠుడైన శ్రీ మాతలంపాటి గంగాధరం ద్వితీయ కావ్యం "వెలుగులోనికి..." నిరాశ అన్న చీకటిమిండి. ఆశ అన్న వెలుగులోనికి కవి చేసిన ప్రయాణం ఈ రెండు కావ్యాలు అవగతంపాలైతే మైన కవితా హృదయం. భావకవితా మోహం, సమకాలీన సామాజిక చైతన్యం ముప్పేటగా అలుకున్న ఇతి ఈ కావ్యం.

ఇవి కాక వేటి వచన గేయ కవులలో అడుగుగా కవి పంచే ఆశా ఎటిమ, వచన గేయానికి ప్రాణభూతమైన భావలయ పుష్కలంగా వున్న కావ్యం ఇది. వేటి సాహిత్య రంగం అన్నప్రమేయ సిద్ధాంత రాద్ధాంతాలతో గందరగోళంగా వున్న ఈ సమయంలో వచ్చిన అరుదైన వ్యక్తిత్వ వాద కావ్యం.

ఈ కావ్యంలో "ప్రతుకు", "నడుస్తున్న చరిత్ర", "ఎడిపోకుడు" మొదలైన కవితాఖండికలు అర్థవంతంగా వున్న గేయాలు లేకుంటే బాగుండేది. అలాగే కించిత్తు రొమాంటిక్ తపుకరాడుతనం తొంగిచూచే "వేనవి వలపుగీతం" కూడా. ఈ కావ్యంలో వి ఖండికల వచన కాస్త మార్చి వుంటే ఈ కావ్యం విలువ మరింత పెరిగేది.

ఈ నాటి వచనగేయ కవులకు సంప్రదాయ పద్యములమీద వున్న అకారణ ద్వేషం గంగాధరం గారికి లేదు. అర్థం చెప్పినట్లు శ్రీ గంగాధరం "ఆశ మంద రోవి వృత్తాలలో ప్రాయశః లో ఎంత ఔచిత్యం వున్నది, ఆ వృత్తాలు కృష్ణశాస్త్రి జ్ఞాపకం చేస్తున్నాయి.

ఇంకా వి ప్రతి గేయానికి బాపు అందమైన బొమ్మలు వేశారు. అకాశాన్ని అందుకున్న ప్రచురణ అర్థపుదృష్టితో చూ నప్పుడు దీని వెల ఎక్కువనిపించినా తప్పదేమో!

—"వల్లంపాటి"

జనవాక్యం

రైతుల, రైతుకూలీల దుస్థితి

ఇటీవల వరాలు లేనికారణంగా శ్రీకాకుళం, విశాఖ, తూర్పు గోదావరి జిల్లాలలో రైతు - రైతుకూలీల పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించినది. ఇదివరలో కురిసిన వరాలకు రైతాంగం నష్టపోయినది. వేరుశనగ, శనగ తదితర పంటలకు విత్తనాలు వరదం జరిగినది. అయితే, వర్షాలు లేనందున ఆ పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. వాటి వ్యయం రైతాంగాన్ని క్రుంగదీసినది.

ప్రభుత్వం వెంటనే కిస్తు రెమిషన్‌ను ప్రకటించాలి. తరిగి వర్షాలు పడితే తరిగి పంటలు వేయడానికి రైతాంగానికి బ్యాంకులద్వారా ఋణసౌకర్యంకల్పించడంతోపాటు కావలసిన ఎరువులు, విత్తనాలను సకాలం రైతులకు సరఫరా చేయించే కార్యక్రమాన్ని చేపట్టాలి.

వ్యవసాయ కూలీల పరిస్థితి మరింత అధ్వాన్నంగా వున్నది. విశాఖ జిల్లా వస్తువుల ధరలు అదుపులోకి రాక పోవడం, వర్షాలు లేక పనులు లేకపోవడంతో వీరికి దిక్కుతోచని పరిస్థితి ఏర్పడినది. కిలో బియ్యం 140 పైసలకు అమ్మించడం జరుగుతుందని ప్రకటించినా ఇంతవరకు గ్రామీణ ప్రాంతాలలో ఆ ప్రకటన అమలులోకి రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారి పరిస్థితి గురించి చొరవతీసుకోవడం ద్వారా విశ్వాసపరు వస్తువులు లభించే ఏర్పాటు తక్షణమే చేయాలి. జనం విధి పనకట్టిన ప్రాంతాలకు తోడుపాటించిన విధులమీద ఆ యా ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినా వారు వారందరికి పనులు లభించగలవు.

వారిని మూర్తి రామకృష్ణరావు, ఎడిత

సంగ్రహ వార్తలు

కాంగ్రెసు హైకమాండ్ ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 3— వీహార్ కాంగ్రెసులో ఇంకా తగాదాలవల్ల కాంగ్రెసు అధినాయకత్వం తీవ్రవ్యధ పడుతున్నది. శ్రీ శంకర్ దయాల్ శర్మను పంపే నివయమై ఇప్పుడు పునరాలోచిస్తున్నది.

జయప్రకాశ్ నారాయణ్ విజ్ఞప్తి

ముజఫర్‌పూర్, ఆగస్టు 3— బిహార్ గవర్నరుకు రాజీనామాలు సమర్పించేలా వత్తిడి చేయండుకు, తమ తమ వియోజక వర్గాలకు చెందిన లెజిస్లేటర్లను ఘెరావ్ చేయవలసిందిగా జయప్రకాశ్ నారాయణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మొత్తం కోటికిపైగా స్వాధీనం

బొంబాయి, ఆగస్టు 3— గడచినవారంలో అజాయం పన్ను అధికారులు ప్రారంభించిన గుప్తదాడుల అన్వేషణ ఉద్యమం సందర్భంగా, ఇప్పటివరకు కోటిరూపాయలకుపైగా నగదు, ఆభరణాలు, బ్యాంకు అకౌంట్ల స్వాధీనం చేసుకున్నారు.

కె. కె. బిర్లా వ్యాఖ్య

రాంచీ, ఆగస్టు 3— ద్రవ్యోల్బణం అదుపుకు ప్రభుత్వం ఇటీవల తీసుకున్న చర్యలవల్ల, అధిక వ్యవసాయ పారిశ్రామికరీతిలో వాతావరణం ఏర్పడుతుందని భారత పారిశ్రామిక, వాణిజ్యమండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. కె. బిర్లా పేర్కొన్నారు.

జపాన్—చైనా చర్చలు రద్దు

టోక్యో, ఆగస్టు 3— సోకాయాన ఒప్పందంపై తర్జనలను జపాన్, చైనాలు రద్దు చేసుకున్నాయి. జపాన్ రేవులలో కి తైవాన్ ఓడల ప్రవేశం ముఖ్య అడ్డంకిగా వున్నట్టు వర్తకా వారణ తెలుపుతున్నాయి.

వెనుకబడిన తరగతుల విద్యార్థి నాయకుని విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 3— షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన విద్యార్థులకు అభినందనీయంగా, ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశానికి వెనుకబడిన తరగతుల విద్యార్థులకు కూడా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. జె. మారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జార్జివాల్డ్ హెచ్చరిక

టోక్యో, ఆగస్టు 3— వచ్చే ఐదు సంవత్సరాలలో 24 దేశాలు అణ్వస్త్రాలు సమకూర్చుకోగలవని హార్వార్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్, నోబెల్ బహుమతి గ్రహీత శ్రీ జార్జివాల్డ్ హెచ్చరించారు. మిసీ అణుయుద్ధంపై గురించి తాను ఎక్కువగా భయపడుతున్నట్టు ఆయన చెప్పారు.

శ్రీ చవాన్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3— కొన్ని వందల వంద రూపాయల నోట్లను బ్యాంకులు తీసుకోవడం లేదనడం వాస్తవం కాదని, అలాంటి భయమేమి అక్కరలేదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోక్‌సభలో హామీ యిచ్చారు.

ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 3— రాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు శ్రీ వక్కుదీన్ అలీ అహ్మద్, శ్రీ త్రిదిబ్ చౌధురీలకు, తమ తమ విధానాలు, అభిప్రాయాలు వెలిబుచ్చడానికి పార్లమెంట్, అకాశవాణిలో సమాన వ్యవధి, అవకాశం కల్పించాలని నిన్న లోక్‌సభలో ప్రతిపక్షాలు కోరాయి.

విశాఖజిల్లాలో అనావృష్టి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, ఆగస్టు 3— విశాఖపట్టణంజిల్లా పదిహేనేళ్ళలో సంవత్సరం తీవ్ర దుర్భిక్షానికి గురైంది. పంటలు విరులక మాడిపోతున్నాయి. పెక్కు గ్రామాలలో మంచినీరు దొరకడం లేదు.

రిపసాలలో వి పట్టణాలకు, ఒరిస్సాకు ప్రజలు వలసపోతున్నారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం 11 తాలూకాలలో, ఎనిమిది తాలూకాలలో సాధారణ వర్షపాతంకంటె ఈ సంవత్సరం తక్కువ వర్షం పడింది. కొన్ని తాలూకాలలో గడచిన సంవత్సరంకంటె తక్కువ వర్షంకూడా పడింది. ఈ ప్రాంతాలన్నీ గడచిన సంవత్సరం కూడా దుర్భిక్షానికి గురైనాయి

పరాహ, కాశీబుగ్గ, గజపతినగరం, గంభీరం మొదలైన పదులకు ఈ ప్రాంతాలలో పడే వర్షాలవల్ల నీరు లభిస్తుంది అటువంటి పదులు ఎనిమిదాహక ప్రాంతాలలో ఎనిమిది మంచి జాలివరకు 232.5 మిల్లిమీటర్ల వర్షం పడింది.

దుర్భిక్షంవల్ల మొక్కజొన్నలు బాగా దెబ్బతిన్నాయి. మొత్తం 3 లక్షల 79 వేల 549 ఎకరాలలో వేసిన నాట్లు మాడిపోయాయి.

కనీసం రానున్న రెండు మూడు రోజులలో వైనా వరాలు పడితే నాటిన మొక్కలు పోయడం సాధ్యమవుతుందని అధికారులు అనుకున్నార

విదేశాలనుంచి హెచ్చుగా ఎరువుల దిగుమతి

జైపూర్‌లో ప్రధాని ఇందిరా గాంధి వెల్లడి

జైపూర్, ఆగస్టు 2— దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులు ఆందోళనల వలన పరిష్కారంకావని ప్రధాని ఇందిరా గాంధి అన్నారు.

సమైక్య కృషితోనే సంక్షోభాన్ని అధిగమించగలమని ప్రధాని అన్నారు.

ప్రధాని కాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ ఈ విషయం చెప్పారు.

దేశ ఆర్థిక పరిస్థితి పరోపదాయకంగా లేదని అన్నారు. అయితే, ప్రభుత్వం ప్రణాళికలో అవసరమైన పాలయినప్పటికి కొన్ని గట్టి చర్యలు గైకొనవలసివస్తుందని అన్నారు.

యుద్ధ ప్రాతిపదికపై ప్రస్తుత పరిస్థితి పరిష్కారానికి ప్రభుత్వానికి సహకరించవలసిందిగా ప్రజలకు ప్రతిపక్షాలు ఈ పరిస్థితిని తమ స్వార్థానికి వినియోగించుకొంటున్నాయని అన్నారు.

ఈ సందర్భంలో ఆమె గుజరాత్ విషయం ప్రస్తావించి, ఆ రాష్ట్రంలో ఆందోళన తరువాత ఏమి ప్రగతి జరిగిందని అడిగారు.

అవినీతి అన్ని రంగాలలో వున్నదని, దానిని సమైక్యంగా ఎదుర్కొనాలన్నారు.

బీహార్‌లో శాంతిభద్రత అస్తవ్యస్తమైనదని, కలిసి ఏదో కుట్ర తీసుకుంటున్నారని, హింసాయుత ఆందోళనలతో సమస్యే పరిష్కారం కాలేదని ఈ రెండు వర్గాలు అనుకొంటున్నాయని అన్నారు.

అత్యవసర పరిస్థితి ఎత్తివేయడానికి వెళ్ళిన ఒక అధికారిని కొందరు విద్యార్థులు కొట్టారని అన్నారు.

విద్యార్థుల పద్ధతులలో వాస్తవమైన విషయం లేదని అన్నారు.

కాంగ్రెసు వాదులు పరిశోధనలు విస్మరించారని అన్నారు.

ఎరువుల సప్లయి

ఎరువులకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని, విదేశాలనుంచి అధికంగా ఎరువుల దిగుమతికి కూడా ప్రయత్నిస్తున్నారని ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడ విలేకరులతో, పి.యార్ అధికారులతో అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ జోషి, కేంద్ర మంత్రులు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ సింధియా కూడా ఈ సభకు హాజరయారు.

ఆహారోత్పత్తి ప్రస్తుత పరిణామం గురించి పరిమితిలో వినియోగించుకోవాలని ప్రధాని అన్నారు.

మొదటి ప్రసంగంలో వర్షపాతం వద్ధతిలో మార్పు వస్తున్నదని, వర్షపాతంపై ఆధారపడే రైతులు కొత్త పద్ధతులను అనుసరించాలని అన్నారు.



శ్రీమతి కమలా నెహ్రూ స్మృత్యర్థం ప్రత్యేక తపాలా బిళ్ళను ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ విడుదల చేసినప్పటి చిత్రం. ఈ తపాలాబిళ్ళల అల్బంను కేంద్రమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉపరాష్ట్రపతికి బహూకరిస్తున్నారు.

ఇండియాతో చర్చలకు పాకిస్తాన్ సంసిద్ధత

క్వెట్టా సభలో ప్రధాని భుట్టో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 2— సిమ్లా ఒప్పందం క్రింద ఇండియాతో చర్చలకు సిద్ధంగా వున్నట్లు పాకిస్తాన్ తెలియజేసింది.

బెలూచిస్తాన్ రాజధాని క్వెట్టాలో పాకిస్తాన్ ప్రధాని భుట్టో ప్రసంగిస్తూ, ఇటీవల విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ చేసిన ప్రకటనను హర్షించినట్లు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది. సిమ్లా ఒప్పందం క్రింద చర్చలకు సిద్ధంగా వున్నట్లు అయిన చెప్పారని కూడా ఆ రేడియో తెలిపింది.

"ఇండియా అణుపరీక్ష జరిపిన తర్వాత పాకిస్తాన్ కొన్ని హామీలను కోరింది. అవి ఇప్పుడు లభించాయి. వాతావరణం ఇప్పుడు చర్చలకు అనుకూలంగా వుంది" అని భుట్టో అన్నట్లు రేడియో వివరించింది.

భుట్టో 12 రోజుల బలూచిస్తాన్‌లో పర్యటించిన అనంతరం క్వెట్టాలో మాట్లాడుతూ, పాకిస్తాన్ పొరుగు దేశాలతో శాంతియుతంగా వివాదాలను పరిష్కరించాలని కోరుకున్నదని అన్నారు.

అయితే, ఈసారి తిరిగి దురాక్రమణ జరిగితే తాము తప్పకుండా విదేశీ సహాయాన్ని పొందగలమని భుట్టో అన్నారు.

శాంతియుత సహజీవనం, ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోకపోవడం వంటి దాయింగ్ మాటాల ప్రాతిపదికపై ద్వైపాక్షిక సంప్రతింపులు జరిపాలని భుట్టో అధ్యక్షస్థానానికి తిరిగి మాటిచ్చారు.

బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని అయన సమర్థించారు. "పూర్తి విప్లవానికి" ఆయన యిచ్చిన విజ్ఞప్తిని శ్రీ సమర్ గుహ సమర్థించారు.

శ్రీ గుహ వాదనతో శ్రీ భగవత్ ఝా ఆజాద్ ఏకీభవించలేదు. శాసనసభ రద్దుతో ప్రస్తుత సమస్యలు పరిష్కారం కావని అన్నారు. అన్ని పక్షాల ప్రముఖ పరిస్థితి పెట్టుకుతీరాలని వినియోగించుకోవడానికి దోహదం చేస్తుందని అన్నారు.

శాసనసభలను రద్దుచేసినంత మాత్రాన దేశ సమస్యలు పరిష్కారం కావని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ దినేశ్ అన్నారు.

బీహార్ ఉద్యమాన్ని ప్రస్తావించి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం పరిణామం గురించి యోచించాలని అన్నారు. అధికార తీర్మానంపై చర్చలో జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

లోకసభ రద్దుకు శ్రీ సమర్‌గుహ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 2— లోకసభను రద్దు చేసి కేంద్రంలో అఖిలపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని, దేశంలో మున్నెన్నడు లేనంతగా ఆర్థిక రాజకీయ సంక్షోభం దృష్ట్యా కొత్త ఎన్నికలు జరపాలని పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీ సమర్ గుహ నేడు సూచించారు.

శ్రీ గుహ తాను ఇంతకుపూర్వం ప్రతిపాదించిన తీర్మానంపై ప్రసంగిస్తూ, తన తీర్మానం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనదయినప్పటికీ అధికార పార్టీపట్ల ప్రజలు పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోయిన కారణంగా కొత్త రాజకీయ వ్యవస్థ అవసరమని అన్నారు.

లక్షలాది విద్యావంతులు నిరుద్యోగులుగా వున్నారని, దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మంది దుర్భర దారిద్ర్యంలో వున్నారని, పరిశ్రమల విభాగం వ్యయ వ్యవస్థను తనకు అనుకూలంగా వినియోగించుకొనే పథంగా చేశారని అన్నారు.

బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని అయన సమర్థించారు. "పూర్తి విప్లవానికి" ఆయన యిచ్చిన విజ్ఞప్తిని శ్రీ సమర్ గుహ సమర్థించారు.

శ్రీ గుహ వాదనతో శ్రీ భగవత్ ఝా ఆజాద్ ఏకీభవించలేదు. శాసనసభ రద్దుతో ప్రస్తుత సమస్యలు పరిష్కారం కావని అన్నారు. అన్ని పక్షాల ప్రముఖ పరిస్థితి పెట్టుకుతీరాలని వినియోగించుకోవడానికి దోహదం చేస్తుందని అన్నారు.

శాసనసభలను రద్దుచేసినంత మాత్రాన దేశ సమస్యలు పరిష్కారం కావని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ దినేశ్ అన్నారు.

బీహార్ ఉద్యమాన్ని ప్రస్తావించి, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం పరిణామం గురించి యోచించాలని అన్నారు. అధికార తీర్మానంపై చర్చలో జోక్యం కలిగించుకొని మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

పాట్నాలో మద్యం షాపుల మూసివేత

సంఘర్ష సమితి విజ్ఞప్తిపై

పాట్నా, ఆగస్టు 2— సమ్మెల నిరాకరణ ఉద్యమంలో భాగంగా భారత సంఘర్ష సమితి కార్యకర్తలు చేసిన విజ్ఞప్తిపై నేడిక్కడ పెక్కు మద్య దుకాణాలు మూసివేశారు. పట్టణంలోని రెండు పెద్ద దేశీయ మద్యం షాపుల ఎదుట కార్యకర్తలు పికెటింగ్ జరిపారు.

రోహ్‌టాస్, భోజ్‌పూర్ జిల్లాలో పెక్కు సమితి కార్యాలయాల ఎదుట విద్యార్థులు, యువకులు పికెటింగ్ చేసి, ఆ కార్యాలయాలలోకి ప్రజలు వెళ్ళకుండా నిరోధించడానికి ప్రయత్నించారని సమితి వర్గాలు పేర్కొన్నాయి.

హిందూపూర్‌వద్ద చక్కెర ఫ్యాక్టరీ

కేంద్రంచే లైసెన్సు జారీ

హైదరాబాద్, ఆగస్టు 3— అనంతపురం జిల్లా హిందూపూర్ వద్ద కొత్త పరిశ్రమ స్థాపనకు హిందూపూర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకు కేంద్రం లైసెన్సు మంజూరు చేసింది. ఈ పరిశ్రమలో రోజుకు 1250 టన్నుల చక్కెర ఉత్పత్తి అవుతుంది.

తీవ్రంగా ధరల పెరుగుదలకు గురైన 28 దేశాలు

న్యూయార్క్, ఆగస్టు 3— అహార పదార్థాలు, పెట్రోలు ధరలు అత్యధికంగా తీవ్రంగా పెరిగిపోయిన 28 దేశాలలో ఇండియా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు వున్నాయి

ఆ 28 దేశాల కరువు సమితి ప్రధాన కార్యదర్శి పాలీమ్ సమితి పశ్చిమదేశాలకు ఎంచిపెట్టాడు.

అరికంగా అభివృద్ధిచెందుతున్న అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంవల్ల తీవ్రమైన సమస్యలతో సతమతమైపోతున్నవని ఆయన పిస్తూ జతచేసిన లేఖలో పేర్కొన్నాడు.

రాజమండ్రిలో నలుగురు నకిలీల్ల అరెస్ట్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఆగస్టు 3— పట్టణ పోలీసులు నిన్న నలుగురు నకిలీలను పట్టుకుని వారిమీద దేశవాళీ పిస్తోళ్ళు తూటాలు, అమ్యూనిషన్ స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టయిన నలుగురు నకిలీలు— శ్రీ మక్కు మద్దారెడ్డి అలియాస్ రంగన్న, శ్రీ కడియాల రామచంద్రరావు అలియాస్ రాజారెడ్డి, శ్రీ ముదకపూడి సూర్యనారాయణ, శ్రీ పి. కేశవ్. రాజమండ్రి సెంట్రల్ జైలులో వున్న నకిలీ పోలీసు పిస్తోలు తయారుచేయడానికి పథకం వేసినట్లు అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

వారు దేశవాళీ పిస్తోళ్ళు, హాక్‌సా బ్లేడులు, పోలీసు జైలు మంత్రి శ్రీ పి. సత్యనారాయణ ద్వారా పంపినట్లు ఆ సమాచారంలో పేర్కొన్నారు.

ఈ నకిలీలు నకిలీ పోలీసు పంపిన జైలు జట్లకు మంచి కలిగాయి. జైలులోని నకిలీ పోలీసు తప్పించడానికి సహాయపడే విధంగా ఎత్తుగడ వేసినట్లు తెలుస్తున్నది.

తప్పించుకొని ఏ ప్రాంతానికి పోవలసిన దీ తెలిపే కార్యక్రమాన్ని కూడా కనుగొన్నట్లు సమాచారంలో తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లాలో 'కోక్' ప్లాంటు

కేంద్రం సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 3— ఆంధ్రప్రదేశ్ లో ఆదిలాబాద్ జిల్లా రామకృష్ణపురంలో కాన్సనైజేషన్ ప్లాంట్ నెలకొల్పాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నట్లు ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ సుబోధ్ హన్సదా నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈ ప్లాంటు 1976 నవంబరు ఉత్పత్తి ప్రారంభిస్తుంది. వాటి అనుదినం 600 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తుంది.

ఐదవ ప్రణాళికలో సాగర్ కాల్వల నిర్మాణానికి సహాయం

చేజర్ల సభలో కేంద్ర మంత్రి శ్రీ ధార్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, ఆగస్టు 2— నాగార్జున సాగర్ కుడికాల్వ జహీర్ కెనాల్ పై 57వ మైలునుంచి 66వ మైలువరకు పిట్ట పనులు కేంద్ర ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి పూర్తి ప్రసంగ పాఠం—

"200 కోట్లు ఖర్చు చేసి కూడా మనం నీటిని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నాం. కాల్వల తవ్వకం పూర్తి చేయడానికి 85 కోట్లు అవసరం. ఏడాదికి 15 కోట్ల రూపాయల చొప్పున రాబోయే మూడేళ్ళలో ఈ ప్రాజెక్టు పనులకు ఖర్చు చేయాలనుకుంటున్నాం. సాగర్ కు కేంద్రం ధన సహాయం చేయడమంటే దేశానికి సహాయం చేసినట్లే.

వంశధార, పోలవరం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ధన సహాయంచేస్తే, కేంద్రానికి ప్రతి సంవత్సరం పదిలక్షల ఉక్కులధాన్యం ఇవ్వగలం.

గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతాలను "రీలోకేట్ జోన్" చేయడానికి ప్రభుత్వం వెనుకాడదు. ఈ సంవత్సరం మార్చి 31 లోగా వీరు విడుదల చేయబోము. ఇక నుంచి ప్రతి సంవత్సరం జూన్ మొదటి తేదీ నీరు విడుదల చేస్తాం. కనుక రైతులు ప్రభుత్వంతో సహకరించాలని కోరుతున్నాను.

కుడికాల్వమీద అవసరమైన చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు అనుమతించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఎడమవైపు రైతులకు పక్షపాతంగా నీటి పంపిణీ చేయాలన్న ధ్యేయం లేదు. నూటికి నూటపాళ్ళు ఎడమవైపు ఎంపిణీని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాడు.

ఇతర రాష్ట్రాలనుంచి మన రాష్ట్రానికి ఎరువుల దొంగరవాణాను అరికట్టడం. ఆగస్టు నెలలో బార్డర్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రానున్న అయిదు సంవత్సరాలలో హరిజనులకు ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించడమే.

వచ్చే ఏడాది జూలైనాటికి అగ్నిగుండాల వరకు, ఎడమ కాల్వ క్రింద మరో వరకు నీరు ఇవ్వడానికి నిర్ణయించాము. అవసరమైతే ఇతర పనులు కలిపివేసి, ఈ పనులు చేయగలము

రైతులు నిర్మించిన పదకాల నిర్వహణను పబ్లిక్ వర్క్స్ శాఖ తీసుకుంటుంది. సాధ్యమైనంతవరకు నీరు దుబారాకాకుండా చూస్తాము."

"కేంద్రం రుణాలు అందిస్తున్న సహకారంగా ఇచ్చే పక్షంలో రోజూ వృథా అవుతున్న లక్ష క్యూసెక్కుల నీటిని సద్వినియోగం చేసి, కేంద్రానికి ఏడాదికి పదిలక్షలటన్నుల ధాన్యం పరవరా చేయగలము మూడవ పథకం కింద 1.40 పైసలకు, నాలుగవ పథకం కింద 1.65కు సరఫరా అయ్యేట్టు చూడగలము.

శ్రీ డి.పి. ధార్ ప్రసంగం

తర్వాత కేంద్ర మంత్రి శ్రీ డి. పి. ధార్ ప్రసంగిస్తూ, సాగర్ ప్రాజెక్టును చూసి, దాని ఉపయోగాన్ని తెలుసుకునే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఇప్పటికే ఎంతో ఆస్యం జరిగిందన్నారు.

అయిదవ ప్రణాళికలో, నిర్మాణంలో వున్న చిన్న, పెద్ద ప్రాజెక్టు లన్నింటిని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ ధార్ చెప్పారు. సాగర్ కాల్వల నిర్మాణానికి అవసరమైన విధుల కేంద్రం సమకూర్చుతుందని అయన హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి అదనంగా నిధులు అవసరమన్న విషయాన్ని అయన అంగీకరించారు.

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని శ్రీ ధార్ వివరిస్తూ, దేశంలోని వెనుకబడిన అభివృద్ధి నిరోధక శక్తుల ప్రమాదం పొంచిఉన్నదన్నారు. ఈ పరిస్థితులలో ప్రతి ఒక్కరూ త్యాగానికి సిద్ధంకావాలని అయన పిలుపునిచ్చారు. ఈ త్యాగం బలహీన, వెనుకబడిన వర్గాలమంచిగానే వుండాలని శ్రీ ధార్ పేర్కొనారు.

కోట్లాది రూపాయలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, విద్యుత్ శక్తి పథకాలకు ఖర్చు చేయడం జరిగింది. ఈ పెట్టుబడులవల్ల లాభం చేకూరాలని ఆయన అభిప్రాయపడ్డారు. లాభపడినవారి అభివృద్ధి కొరకు అదనపు భారం భరించేందుకు సిద్ధపడాలని అయన అన్నారు.

ముఖ్యమంత్రిని బలపరచడం, సమస్యలు చెప్పుకోవడం, అభివృద్ధి సమస్యలు చెప్పుకోవడం ద్వారా ప్రభుత్వానికి సహకరించవలసిందిగా శ్రీ ధార్ విజ్ఞప్తి చేశారు.

"మీరు ఇవ్వజూపిన సహకారం ఇవ్వండి. కేంద్ర ప్రభుత్వం చేసేది చేసుంది" అని అయన అన్నారు.

సాంఘిక శాసనసభ్యుడు శ్రీ టి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1967 తర్వాత కుడి కాల్వ క్రింద నీరు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు శ్రీ పెంకేరావు పదవిని తర్వాత చొరవ తీసుకుని, కృషిచేసి నీరు తెప్పించారన్నారు.

ఎరువుల కొరత కారణంగా, ఐ. ఎం. ఎస్. యూనిట్లను పగడు రూపంలో ఇవ్వాలని శ్రీ రెడ్డి సూచించారు. కుడి కాల్వ మీద లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ఎక్కువ అనుమతి జరపాలని అయన కోరారు.

సరిపరావుపేటలోని 11 గ్రామాలను గ్రామీణ విద్యుదీకరణ పథకంకింద చేర్చాలని అయన విజ్ఞప్తి చేశారు.

మాజీమంత్రి శ్రీమతి శివరాం జయప్రదమాట్లాడుతూ, అగ్నిగుండాలవరకు నీటిని సరఫరాచేసే విషయంలో కేంద్రం సహకరించాలని కోరారు. కాల్వ 80 అడుగుల లోతువున్న ప్రతిపాదిత లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు జరపాలని సూచించారు.

నాగార్జునసాగర్ నిన్న కాదు రైతు కాంగ్రెస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ ఎన్. వి. రావు, శ్రీ జి. లింగయ్య, ముఖ్యంత్రికి విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ, అయిదు ఎకరాలలోపు రైతులకు ధాన్యం లేవీ మినహాయించాలని, భూమిశిస్తు రద్దు చేయాలని కోరారు.

ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రితోపాటు మంత్రులు శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి, శ్రీ రాజారాం, శ్రీ తమ్మారెడ్డి వెంకటరావు, జిల్లా కలెక్టరు శ్రీ బంధయ్య, శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య వేదిక పంచుకున్నారు.

సభకు సమితి అధ్యక్షుడు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణ, 85 మంది లెజిస్లేటర్లు, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కామ వెంగళరెడ్డి నరసరావుపేట సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ప్రముఖులు హాజరయ్యారు.

సి.పి.ఐ. ప్రదర్శన

నరసరావుపేట సి.పి.ఐ. ఆధ్వర్యాన 500 మంది రైతులు, కూలీల ప్రదర్శన జరిగింది. ప్రదర్శకులు, "బ్లాక్‌మార్కెట్ నశించాలి", "అధికారుల లంచగొండితనం నశించాలి" అంటూ నినాదాలు చేశారు.

ధవళేశ్వరం బ్యారేజి నిర్మాణంలో అవకతవకలు

అవినీతినిరోధకశాఖ దర్యాప్తు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 3— ధవళేశ్వరం వద్ద గోదావరి బ్యారేజి నిర్మాణంలో జరిగినట్లుగా చెప్పుకుంటున్న అవకతవకలు గురించి అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు పూర్తిచేసిందని తెలుస్తున్నది.

ఈ బ్యారేజి కంట్రాక్టులు చేసిన పని ప్రమాణానికి విరుద్ధమైనవి ఇంజనీరింగ్ అధికారులతో బాగా చేతులు కలిపారని, ఇంజనీర్లు, కంట్రాక్టర్ల మధ్య అవినీతితో వ్యవహరించారని, కంట్రాక్టర్లకు చెల్లింపులు అవకతవకగా జరిగాయని ఆరోపణలు వున్నాయి.

అవినీతి నిరోధకశాఖ అధికారులు బ్యారేజివద్దకు వెళ్ళి కొన్ని రాళ్ళ నమూనాలు సేకరించారు. పరిశీలనకు మరికొంత అధికారుల నుంచి అవినీతి నిరోధకశాఖవారు కొన్ని రికార్డులుకూడా తీసుకున్నారు.

రాజ్యసభలో భూపేష్ గుప్త బిల్లు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 3— పార్లమెంటు సభ్యులను, రాష్ట్రాల లెజిస్లేచర్లను సమీకరణ లేకుండా కనీస వుండటం నుంచి మినహాయించడానికి సవరించి శ్రీ భూపేష్ గుప్త ప్రవేశపెట్టిన బిల్లును నేడు రాజ్యసభ తిరస్కరించింది.

నిన్నటి డిప్యూటి హోం మంత్రి శ్రీ ఎస్ హెచ్. మొహసిన్ జవాబిస్తూ, ఈ విధంగా మినహాయింపు కోరడం ద్వారా శ్రీ గుప్త మరొక విశేషాధికారం వున్న వర్గాన్ని సృష్టించగోరుతున్నారన్నారు. ఈ చర్యను ప్రతిపక్ష సభ్యులు కూడా వెనుకముందు వ్యతిరేకించడంపట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు.

ప్రతిపక్షాలను అణచివేయడానికి అంతరంగిక భద్రతా చట్టాన్ని ఉపయోగిస్తున్నారన్న ఆరోపణను మంత్రి తిరస్కరించారు ఈ చట్టం క్రింద కాంగ్రెస్ సభ్యులు కూడా అరెస్టయ్యారన్నారు.

కాంగ్రెసు అధ్యక్షపదవి

శ్రీ వి. సి. సేఠీ అనుకూల్యం

ఉజ్జయిని, ఆగస్టు 3— కాంగ్రెసు అధ్యక్షపదవి తనకు దక్కినట్లయితే, అది ఒక సహద్యోగంగా తాను పరిగణిస్తానని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి. సి. సేఠీ చెప్పారు

అయితే తనకు అలాంటి అవకాశమేదీ రాలేదని నిన్న రాత్రి ఇక్కడి ఎన్నికల గోష్ఠిలో మాట్లాడుతూ అయన చెప్పారు.

అమ్మకమునకు

జెర్సీ డెరీ ఫారం — వాగులదేవుపాడు

పై ఫారములోనున్న జెర్సీ, హాలెస్టైన్, గరన్సీ, ఐరిషైర్ సంకర జాతి ఆవులు, పెయ్యలు, జెర్సీ ఆంబోతుతోపాటు సుమారు ముప్పై (30) అమ్మకమునకు గలవు. మొత్తముగా కొనగలిగినవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. కావలసినవారు స్వయముగా సంప్రతించవచ్చును.

అడ్రసు: రావులపల్లి మదన మోహనరావు.
పెదపేరి (P. O.) - (వయా) గోపన్నపాలెం.
ఏలూరు తాలూకా. వ.గో. జిల్లా.

ఉత్తమ చిత్రాలకు వినోదం పన్ను రద్దు: శ్రీ గుజ్రాల్ సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 3— ఉన్నత ప్రమాణాలుగల తమ చిత్రాలను ప్రోత్సహించేందుకు, అలాంటి చిత్రాలను వినోదం పన్నునుంచి మినహాయించాలని కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

రాష్ట్ర సమాచార మంత్రుల సమావేశం ప్రారంభిస్తూ, పాలనపరిధి 60 కోట్ల రూపాయలు దోపిడి పన్నుగా వసూలు చేస్తున్నట్లు, ఒక్క కోటి రూపాయలే నాణ్యమంచి చిత్రాల నిర్మాణానికి మద్దుపెట్టలేకపోవడం పట్ల అయన తన ఆందోళన వ్యక్తం చేశారు.

ఫిల్మ్ ఫెస్టివల్ కార్పొరేషన్ సహాయంతో ఉన్నత ప్రమాణాలుగల చిత్రాలు నిర్మించినప్పుడు అలాంటి చిత్రాలకు వినోదం పన్ను మినహాయింపుద్వారా రాష్ట్రాలు తోడ్పడాలని అయన కోరారు.

రేడియోలపై ఎక్సయిజ్ డ్యూటీని తగ్గించాలని, ఇందువల్ల గ్రామీణ ప్రజలకు రేడియోలు సులభంగా అందుబాటులోకి రాగలవని అయన సూచించారు. గ్రామీణ సమాజంలో సమాచారం రేడియోద్వారా లేదు అయితే, తరాల మధ్య పెద్ద అంతరం ఏర్పడుతుందని శ్రీ గుజ్రాల్ అన్నారు.

